# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

797(04)/2025-డిపిటిఓ(బాపట్ల ) బాపట్ల : తేది.17.07 .2025.

## టెండరు ప్రకటన

విషయము: ఏ.పి.యస్.ఆర్.టి.సి. బాపట్ల జిల్లా బస్ సీట్ల "కెమికల్ వాష్" పనుల నిమిత్తము, ఆసక్తి కలిగిన మరియు అనుభవజ్ఞుల నుండి సీల్డు టెండర్లు కోరుట – గురించి.

****

1. పని వివరములు:

1) సీట్లు పై దుమ్ము ను తొలగించుట ( డస్టింగ్) చేయుట .
2) సీట్ల పై దుమ్మును వాక్యూమ్ క్లీనర్ ద్వారా శుభ్రము చేయుట.
3) కెమికల్ షాంపూ ఉపయోగించి ఫైబర్ షీట్, రూఫ్, ఇంటీరియర్ సైడ్స్ మరియు ఫ్లోర్ యొక్క సీటు వెనుక వైపు శుభ్రం చేయడం.
4) వ్యాకుమ్ క్లీనర్ ద్వారా మరల సీట్లను శుభ్రము చేయుట.
5) సీట్లపై ఉన్న మరకలను తొలగించుట.
6) సీట్లు బ్యాక్ మరియు సైడ్ A.B.S కవర్లు క్లీనింగ్.
7) విండోస్ స్క్రీన్ గ్లాస్ లోపల బయట కెమికల్ ద్వారా క్లీనింగ్ చేయుట.
8) కేబిన్ ఏరియా, పార్శిల్ రాక్స్, 5 సీట్ల బ్యాక్ సైడ్ డోర్లు, డోర్ల గ్లాస్లు శుభ్రము చేయుట.
9) ఫ్లోర్, ఫైబర్ & రెక్సిన్ వస్తువులను శుభ్రపరచడానికి HD కెమికల్ ఉపయోగించుట.
10) ఫాబ్రిక్ శుభ్రపరచడానికి, 101 & 103 రసాయనాలను ఉపయోగించాలి.
11) సీట్లు శుభ్రం చేసిన తర్వాత బ్లోయర్‌తో ఆరబెట్టాలి.
12) ఫ్రెషనర్ ను స్ప్రే చేయుట. సెలూన్ మరియు కేబిన్ నందు.

2. నిర్ణయించబడిన ధరావత్తు మొత్తం: **రూ 20,000/-**



Scanned with OKEN Scanner

3. పని చేయవలసిన డిపోలు:

| క్రమ సంఖ్య | డిపో | ఇంద్ర | సూపర్ లగ్జరీ | అల్ట్రా డీలక్స్ | మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అద్దంకి | 0 | 5 | 0 | 5 |
| 2 | బాపట్ల | 0 | 6 | 0 | 6 |
| 3 | రేపల్లె | 2 | 7 | 0 | 9 |
| మొత్తము | | 2 | 18 | 0 | 20 |

1. ఇంద్ర, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులను నెలలకు ఒకసారి పైన పేర్కొన్న **"పని వివరముల"** లోని పనులను కెమికల్ క్లీనింగ్ చేయవలెను. టెండరుదారులు కెమికల్ వాష్ చేయుటకు బస్సుల రకమున బట్టి విడివిడిగా రేటు కోట్ చేయవలెను.
2. పూర్తి వివరములతో కూడిన టెండరు ఫారములను (టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్) జిల్లా ప్రజా రవాణా అధికారి, బాపట్ల వారి కార్యాలయము నందు **తేది.22.07.2025 నుండి 04.08.2025** వరకు కార్యాలయ పని దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రు.885/- (GSTతో కలిపి) చెల్లించి పొందవచ్చును.
3. పూరించిన టెండరు ఫారములను – టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ ఫారములను విడివిడిగా కవర్ల యందు ఉంచి ఆ 2 కవర్లు తో పాటు EMD D.D ని మరియొక పెద్ద కవరు యందు ఉంచి జిల్లా ప్రజా రవాణా అధికారి, బాపట్ల వారి కార్యాలయములో ఏర్పరచిన టెండర్ బాక్స్ నందు ది. **05.08.2025** మధ్యాహ్నము **14.00** గం.ల లోపు వేయవలెను. కవర్ల పైన technical bid మరియు Price bid అని విడి విడి గా వ్రాయవలెను. అదే రోజున మధ్యాహ్నం 15.00 గం. లకు టెండరుదారులు మరియు సెక్యూరిటీ వారి సమక్షములో తెరువబడును.
4. టెక్నికల్ బిడ్ మరియు Demonstration బాపట్ల డిపోలో **ది.06.08.2025** న ఉదయము 10.00 గం. లకు టెండర్ కమిటీ ఎదుట జరుపవలెను. ఎంపిక చేయబడిన టెండరు దారులు టెండరు కమిటీ ఎదుట కెమికల్ వాష్ చేయు విధానమును చేసి చూపించవలెను. ప్రైస్ బిడ్ ది **.07.08.2025** న తెరువబడును. మరియు అదేరోజున టెండరు ఖరారు చేయబడును.
5. పూర్తి చేసిన టెండరు దరఖాస్తు పైన మరియ నిబంధనల ప్రతి పేజి మీద టెండరుదారుడు తప్పనిసరిగా సంతకము చేయవలెను.
6. సీలు వేసిన కవరుపై ఏ టెండరు కొరకు దరఖాస్తు చేసుకొనిఉన్నారో ఆ టెండరు యొక్క పేరు స్పష్టంగా వ్రాయవలెను. మరియు టెండరు ఫారముపై టెండరు దారుని ఫోటో అతికించవలెను.

.. 3

Scanned with OKEN Scanner

7. టెండరు దరఖాస్తు ఎవరి పేరున తీసుకొంటే వారి పేరును మాత్రమే టెండరు దాఖలు చేయవలెను.
8. టెండరుదారుడు లేదా అధీకృత లేఖతో అతని ప్రతినిధులు టెండరు తెరిచే సమయములో తప్పనిసరిగా హాజరు కావలెను.
9. అన్ని అర్హతలు ఒకేలా ఉన్నప్పుడు లాటరీ పద్ధతిపై టెండరు ఖరారు చేయబడును.
10. సంబంధిత అధికారి అనుమతి లేనిదే పనిచేయు సిబ్బందిని మార్చకూడదు.
11. కెమికల్ వాషింగ్ కాంట్రాక్ట్ పొందిన టెండరుదారునకు బస్సు రకమును బట్టి ఒక్కొక్క దానికి ( పీస్ మీల్ రేటు ప్రకారము ) పైకము చెల్లించబడును. ఎవ్వరు తక్కువ రేటు కోట్ చేయుదురో వారికి కాంట్రాక్ట్ కేటాయించబడును.
12. టెండరుదారులు నిర్ణీత ధరావత్తు సొమ్మును డిమాండ్ డ్రాఫ్టు రూపేణా **"APPTD, Bapatla"** పేరున తీసి టెండరు ఫారముతో జతచేయాలి. అట్లు ధరావత్తు సొమ్ము చెల్లించని టెండరు ఫారములు తిరస్కరించబడును.
13. డిపోలలో బస్సుల సంఖ్య తగ్గవచ్చును, పెరగవచ్చును, కాంట్రాక్టరు పని తీరును బట్టి కాంట్రాక్టు కాల పరిమితి మరియొక సంవత్సరము పొడిగించబడును.
13. టెండర్లు వేసిన వారితో టెండరు కమిటీ వారు సంప్రదించి నిర్ణయం తీసుకుంటారు. టెండరు కమిటీవారు తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయము.
14. కెమికల్ వాషింగ్ కు ఉపయోగించు రసాయనములను Dy.CME/GNT వారిచే Certify చేయించు కోవలెను.
15. కెమికల్ వాషింగ్ అయిన పిదప vehicle ను Depot Manager చే నిర్ధారణ చేయించు కోవలెను.
16. నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు, నిబంధనలు టెండరు ఫారంతో పాటు ఇవ్వబడును.
17. ఏ విధమైన సంజాయిషీ, ఇవ్వవలసిన అవసరం లేకుండానే టెండరు రద్దు చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని కార్పొరేషన్ అధికారము కలిగియున్నది.
18. మరింత సమాచారము, వివరణ కావలసిన వారు జిల్లా ప్రజా రవాణా అధికారి, బాపట్ల వారి కార్యాలయము నందు సంప్రదించవలెను.

I/C పర్సనల్ ఆఫీసర్
బాపట్ల

Copy to:
1) Dy.CME/GNT/Zone-3/NLR for favour of information.
2) Dy.CTM(O&C)/Zone-3/NLR for favour of information
3) I/c AO/BPTL for information
4) DMs of Bapatla District for information and n/a.
5) CSI/GNT for information with a request to depute RTC Constable till completion of the tender process on tender day i.e on 05.08.2025.

Scanned with OKEN Scanner